ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

కలెక్టర్ హనుమంతరావు



భువనగిరిలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 5: సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలువాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమయోధుడిగా మాత్రమే కాకుండా భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకమల శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రామలింగం పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు పైళ్ల, కంచర్ల నివాళి

భువనగిరి అర్బన్ : బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ సామాజిక విప్లవానికి ఎంతో కృషి చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ, మండలాధ్యక్షుడు వి.కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, సిద్దుల పద్మ, ఇట్టబోయిన గోపాల్, సామల వెంకటేశ్, పెంట నితిన్, నాగారం సూరజ్, సామల చందు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బీఆర్ఎస్, మ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏసీపీ రమేశ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బొట్ల యాదయ్య, పాపట్ల నరహరి, మిట్ట వెంకటయ్య, ఆరె శ్రీధర్, పేరబోయిన సత్యనారాయణ, ఆరె స్వామి, మాటూరి బాలరాజు, దేవపూజ అశోక్, షేక్ దావూద్, మంద శంకర్, బూడిద జానీ, ఆకారపు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ సురేందర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గుండాల : మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు.

రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండీ షర్ఫొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, నాయకులు ఇమ్మడి దశరథ గుప్త, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, అన్నెపర్తి యాదగిరి, అన్నెపర్తి రాములు, దేవనబోయిన లింగయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల చంద్రస్వామి, కానుకుంట్ల యాదగిరి, రాజు, శ్రీరాములు పాల్గొన్నారు.

బీబీనగర్ : బీబీనగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, సందిగారి బస్వయ్య, మల్లగారి శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, పిట్టల అశోక్, సోమారం శంకర్, చెంగలి కిషన్‌రావు, జహంగీర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక బస్‌స్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకొన్నారు. నాయకులు బోయ లింగస్వామి, బోయ రామచందర్, బొడ్డు శ్రవన్ కుమార్, ఊదరి వెంకటేశ్ మహాజన్, బక్క శ్రీనాథ్ పాల్గొన్నారు.

రామన్నపేట : బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఆయనతోపాటు నాయకులు ఉన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సామేల్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.సతీశ్‌కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు అవిలిమల్లు, రామచంద్రు, నాగేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో... బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీల అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, నాయకులు మర్రి అనిల్‌కుమార్, దాసరి తిరుమలేశ్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, కొండ సోంమల్లు, గజ్జి మల్లేశ్, చేతరాశి వెంకన్న, నవీన్, విద్యాసాగర్, మత్స్యగిరి పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను వివిధ పార్టీలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, నాయకులు వంగపల్లి ఉప్పలయ్య, స్వామి, బొట్ల అక్షిత్, తిరుమలేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలో జగ్జీవన్ రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, నాయకులు తడక వెంకటేశ్, యాకరి రేణుకా నర్సింగ్‌రావు, నల్ల లక్ష్మణ్, పెద్దల చక్రపాణి, పోతగళ్ల దానయ్య, కరగల కుమార్, కుక్క స్వామి, ఎడ్ల లింగస్వామి, ఉషయ్య పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

మోత్కూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్టలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు

గుండాలలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకుల స్వాగతం

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తదితరులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 5: ఎమ్మెల్సీ కవిత వలిగొండలో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో శనివారం భువనగిరి పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, సుభాశ్, శివకుమార్, పెంట నితిన్, నాగారం సూరజ్, తదితరులు ఉన్నారు.

ఆ తర్వాత భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి, అక్కడే ఉన్న చిన్న పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించారు.

మొరిగాడి వెంకటేశ్వర్లుకు సత్కారం



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు టౌన్, ఏప్రిల్ 5 : ఆలేరుకు చెందిన బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేశ్వర్లును ఇటీవల తమిళనాడు రాష్ట్రం హోసూరులో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం ఆలేరు రహదారి బంగ్లాలో వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్, ఏసిరెడ్డి మహేందర్‌డ్డి, ఆడెపు బాలస్వామి, పాశికంటి శ్రీనివాస్, రచ్చ రామనర్సయ్య, బేతి రాములు, బింగి రవి, నారాయణ, చింతకింది సిద్దులు, చిమ్మి శివమల్లు, ఎండీ ఫయాజ్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, బాసాని ప్రశాంత్ ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి

కేసీఆర్‌తో మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 5 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను శనివారం ఎర్రవెల్లిలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి కలిశారు. ఈ నెల 12న శంషాబాద్ కేఎల్‌సీసీ కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న తన కుమార్తె మైత్రిరెడ్డి వివాహానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయనతోపాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

పేదలు తినాలనే ఉద్దేశంతోనే సన్న బియ్యం పంపిణీ

- ప్రభుత్వ విప్ అయిలయ్య

మోటకొండూర్‌లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్, ఏప్రిల్ 5: ధనికులు, పేదలు ఒకే రకమైన భోజనం చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నాయకులు గంగపురం మల్లేశ్, యెల్లంల సంజీవరెడ్డి, బొజ్జ సంధ్యారెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, తండ రంగయ్య, ఇల్లెందుల మల్లేశ్‌గౌడ్, కొంతం మోహన్‌రెడ్డి, మధార్‌గౌడ్, కంకల ఎలేందర్, కొమురయ్య పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

- ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు మండలం చౌళ్లరామారంలో ధాన్యం బస్తా తూకం వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, ఏప్రిల్ 5: రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోవద్దని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలకేంద్రం తోపాటు, చౌళ్లరామారం గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ శేషగిరిరావు, ఏఓ పాండురంగాచారి, ఏపీఎం వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, నాయకులు చేడే చంద్రయ్య, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, నిమ్మనగోటి జోజో ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి : ఐఎఫ్‌టీయూ

మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ఆలేరు టౌన్, ఏప్రిల్ 5 : ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతంలో ఆదివాసి జాతి హననానికి బీజేపీ చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్లు చేస్తున్నాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి జిల్లా కమిటీ కార్యదర్శి ఆర్.జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. అడవిని, అడవిలోని సహజ సంపదను రక్షించకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, పలు సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, మంగ నర్సింహులు, చెక్క వెంకటేశ్, కల్లెపు అడవయ్య, జేజాడి కుమార్, కడకంచి కిష్టయ్య, పూల నాగయ్య, ఎండీ కుర్షిద్ పాషా,ఆర్.సీత, బైరి విశ్వనాథం, చింతకింది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిలో గుట్టలో ఘనంగా సీతారామచంద్రస్వామి ఎదుర్కోలు

యాదగిరిగుట్ట, ఏప్రిల్5 : శ్రీరామ నవమి పురస్కరించుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ఆనుబంధ పర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ చంద్రస్వామిని ప్రత్యేక సేవపై ఊరేగించారు. ఆలయ మండపంలో ఆలయ అధికారులు, వేద పండితులు, పారాయణికులు కూర్చొని కల్యాణ వేడుకకు సమయాన్ని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణం జరుగనుంది.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 5 : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా భూదాన్‌పోచంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది రాపోలు వేణు ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపై పలువురు వ్యాపారులు, లాయర్లు, ఉపాధ్యాయులు, బ్యాంక్ అధికారులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

మద్యం మత్తులో తల్లిని చంపిన కుమారుడు

బీబీనగర్, ఏప్రిల్ 5 : మద్యం మత్తులో తల్లిని కర్రతో కొట్టి చంపిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తతండాకు చెందిన భానోతు శ్రీను తాగిన మత్తులో డబ్బుల కావాలంటూ తన తల్లితో గొడవపడ్డాడు. గొడవ పడుతుండగా డబ్బులు ఎంతకీ ఇవ్వకపోవడంతో శుక్రవారం రాత్రి కొట్టి చంపాడు. మృతురాలు భానోతు మోజి సోదరుడు తేజావత్ హంకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం భువనగిరి కోర్టులో భానోతు శ్రీనును హాజరుపర్చి జైలుకు తరలించారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్టు ఎస్‌హెచ్ఓ, సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 5 : మండలం ఎల్లంబావి గ్రామంలో శుక్రవారం రాత్రి ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామానికి చెందిన షేక్ సయ్యద్(50) పోచంపల్లి మండలం జలాల్‌పురం గ్రామ పరిధిలోని వర్ష బయోటెక్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం పనికి వెళ్లి రాత్రి 9గంటలకు ఆందోళనతో ఇంటికి వచ్చి పడుకున్నాడు. ఉదయం లేచి చూడగా రూమ్‌లో ఉరివేసుకుని ఉన్నాడని భార్య జాన్‌బీ తెలిపింది. ఇటీవల పరిశ్రమలో తన భర్తకు ఇంక్రిమెంట్ తక్కువ రావడంతో మదన పడ్డాడని తెలిపింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మధకుమార్ తెలిపారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 5: అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందుతాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పక్కీరు కొండల్‌రెడ్డి అన్నాడు. మండలంలోని అనంతారంలో రేషన్ షాపు ద్వారా శనివారం సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు. మాజీ ఉప సర్పంచ్ విఠల్ వెంకటేశ్, నాయకులు ఎర్ర మహేష్, ఎర్ర శ్రీరాములు, సల్ల పాండు, దోనగిరి వేణు, నితిన్, శ్రీనివాస్, వినయ్, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

'పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి'

మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కర్ల యాదయ్య

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 5: ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కర్ల యాదయ్య, మెతుకు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని గోపి విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15శాతం కేటాయించాలని, క్రమంగా దీనిని 20శాతం వరకు పెంచాలని అన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బకాయి పడిన ఐదు వాయిదాల డీఏను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, మమత, కోశాధికారి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, రాజగోపాల్, సుధార్మరెడ్డి, కొణతం శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రమణారావు, జూకంటి కరుణాకర్, బాలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని రజక సహకార సంఘం భవనంలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి పెన్షన్ ఇవ్వాలని, రూ.10లక్షలు వ్యక్తిగత రుణాలు అందివ్వాలని కోరారు. రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని నియమించాలన్నారు. ల్యాండ్రీ షాపులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 250యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి బకాయి బిల్లులు చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సలహాదారులు ఎలిమినేటి నగేశ్, ఆత్మకూరు(ఎం) రజక సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎలిమినేటి మురళీ కృష్ణ, పైళ్ల ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు వెలిమెకన్నె సత్యనారాయణ, రామస్వామ, ఎలేందర్, నరేశ్, ఉప్పలయ్య, స్వామి, ప్రశాంత్, భారతమ్మ, రాములు, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- మున్సిపల్ కమిషర్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ నర్సింహారెడ్డి

చౌటుప్పల్ , ఏప్రిల్ 5 : రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో యువ వికాసం పథకం అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలం, ఉబ్బు వెంకటయ్య, బండ మీది మల్లేశ్, సందగళ్ల సతీశ్, కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసానికి మురుగు నీరే దిక్కు



కుర్రారంలో నీళ్ల కోసం మురికి గుంతలో మోటరు బిగించిన రైతు

రాజాపేట, ఏప్రిల్ 5 : మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన రైతు తిరుమలేశ్‌కు తనకున్న బావి, బోరు నీళ్లు లేక వట్టిపోయాయి. సాగు చేసిన రెండు ఎకరాలు వరి సైతం ఎండిపోయింది. పశువుల మేత కోసం సాగు చేసిన పావు ఎకరానికి నీళ్లు లేవు. దాంతో వాగులో కొద్దిమేర ఉన్న మురికి నీటిలో మోటారు బిగించి పశుగ్రాసానికి నీళ్లు అందిస్తున్నాడు. ఎండాకాలం కావడంతో పశువుల మేత కోసం తాపత్రయపడుతున్నాడు.

హెచ్ఐవీపై అవగాహన

కొల్లూరులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆలేరు రూరల్, ఏప్రిల్5 : మండలంలోని కొల్లూరులో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి డాక్టర్ ఎన్.ముత్యాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఆలేరు మండలంలో చెరువులు నింపాలి : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు అశయ్య

ఆలేరురూరల్, ఏప్రిల్5 : ఆలేరు మండలంలోని అన్ని చెరువులు నింపాలని తూర్పుగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తమ్మలి అశయ్య అన్నారు. మండలంలోని తూర్పుగూడెంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువుల్లో నీళ్లు లేక పంట పొలాలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే స్పందించి అన్ని చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు బండి పాండరి, బండి రాజుగౌడ్, వంగాల ఇంద్రసేన, అంబటి గోపరాజు, బండి సత్యనారాయణ ఉన్నారు.

హామీలు అమలు చేయకుండా కాలయాపన : సీపీఐ

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ప్రదీప్

రాజాపేట, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా